క్లుప్తంగా

గుండ్లపల్లిలో 'ఫ్యామిలీ ఫిజీషియన్'



నకరికల్లు: గ్రామీణులకు ఇళ్లవద్దే వైద్యసేవలందించేందుకు ప్రభుత్వం ఫ్యామిలీ ఫిజీషియన్ అమలు చేస్తోందని డాక్టర్ వి.శ్రీను నాయక్ తెలిపారు. మండలంలోని గుండ్లపల్లి గ్రామంలో నకరికల్లు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గర్భిణులు, బాలింతలకు పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ సిబ్బంది, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

మహిళా ఉపాధ్యాయులకు సన్మానం



మాదల(ముప్పాళ్ళ): అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మాదల జెడ్పీ ఉన్నత పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులను సహచర ఉపాధ్యాయులు, విద్యార్థులు మంగళవారం ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు ఎ.రామతులసి, ఎ.సునీత, సీహెచ్‌మల్లీశ్వరి, ఎస్.మున్నాద్‌బేగం, కె.విజయ, బి.శాంతిసునీత, కె.పద్మావతి, బి.చైతన్య, ఎం.నాగమల్లీశ్వరి, సీహెచ్ మల్లీశ్వరిలను శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లెర్నర్ స్కిల్స్ సంస్థ సభ్యులు రామాంజనేయులు, ప్రసాదు, ఉపాధ్యాయులు రామారావు, రియాజ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

క్షేత్రస్థాయి పరిశీలనకు విద్యార్థులు



మాదల(ముప్పాళ్ళ): వివిధ వృత్తి పరమైన అవకాశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు మాదల జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులను మంగళవారం రైస్‌మిల్లును సందర్శనకు ఉపాధ్యాయులు తీసుకెళ్లారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమేష్ మాట్లాడుతూ విద్యార్థులకు ఆచరణాత్మక విషయాలపై విస్తృత నైపుణ్యతను పెంపొందించేదుకు ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి.కృష్ణ, పీఈటీ రియాజ్, లెర్నెట్‌స్కిల్ సంస్థ సభ్యులు అలాగే క్షేత్ర సందర్శనలో భాగంగా ముప్పాళ్ళ జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులను ప్రభుత్వ కార్యాలయాలను సందర్శింపజేశారు. ఈవీఎస్ ఉపాధ్యాయులు బి.శ్రీనివాసరావు విద్యార్థులకు ప్రభుత్వ కార్యాలయాల్లో పనితీరును వివరించారు.

భక్తిశ్రద్ధలతో వేంకటేశ్వరుని కల్యాణం



సత్తెనపల్లి: పట్టణంలోని కొత్తపేట మహాలక్ష్మమ్మ చెట్టు దగ్గర లక్ష్మీదేవి పుట్టినరోజు సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం మంగళవారం కనుల పండువగ నిర్వహించారు. మొత్తం 14 జంటలతో ప్రత్యేక పూజలు నిర్వహించి, కల్యాణ మహోత్సవం సాంప్రదాయ పద్ధతిలో నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై కల్యాణం తిలకించారు. వినాయక చవితి కమిటీ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించారు.

తప్పిన ప్రమాదం



సత్తెనపల్లి: స్థానిక గుంటూరు రోడ్డులో గల హోలీ ఫ్యామిలీ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఎదుట మంగళవారం ప్రమాదం తప్పింది. రెండు కార్లు ఒక్కసారిగా ఢీకొనడంతో ఒకరికి స్వల్ప గాయాలయ్యాయి. క్షతగ్రాతుడ్ని చికిత్స నిమిత్తం వైద్యశాలకు తరలించారు. రెండు కార్లు ముందు భాగం ధ్వసం అయ్యాయి. ప్రాణహని లేకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు.

ఎన్నికల యుద్ధ రంగంలో వైఎస్సార్ సీపీదే విజయం

రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి అంబటిరాంబాబు

లంకెలకూరపాడు(ముప్పాళ్ళ): వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే 90శాతం హామీలను అమలుచేసి, అందరి విశ్వాసాన్ని పొందిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి అంబటిరాంబాబు పేర్కొన్నారు. సమష్టిగా పనిచేస్తే ఎన్నికల యుద్ధరంగంలో మరలా వైఎస్సార్ సీపీదే విజయమని ఆయన స్పష్టం చేశారు. మండలంలోని లంకెలకూరపాడు గ్రామంలో మంగళవారం ఎనిమిది గ్రామాల సచివాలయ సమన్వయకర్తలు, గృహసారథుల శిక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి, మాట్లాడారు. ఏ రాజకీయ పార్టీకి లేనంత బలమైన వ్యవస్థ వైఎస్సార్‌సీపీకి ఉందన్నారు. వలంటీర్లు, గృహ సారథులు, సచివాలయ సమన్వయకర్తలు చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ పనితీరు, సంక్షేమ పథకాలపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారని, మా నమ్మకం నువ్వే జగన్ అని చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రభుత్వం పారదర్శకంగా సంక్షేమం పథకాలు అందిస్తున్నదని, నియోజకవర్గంలోను గర్వంగా చెప్పుకునేలా పరిపాలన అందిస్తున్నామన్నారు.

కాపులకు పట్టిన శని పవన్ కల్యాణ్..

ఈ సందర్భంగా మంత్రి అంబటి మాట్లాడుతూ.. జనసేన పార్టీ గురించి పెద్దగా పట్టించుకోవాల్సిన పనిలేదన్నారు. 'అది అమ్ముడుపోయే సేన... హైదరాబాద్‌లో వేలం పాటలో అమ్మకానికి సిద్ధంగా ఉన్న పార్టీ' అని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ పొడుకుంటుందో... బీజేపీ పొడుకుంటుందో.. టీడీపీ పొడుకుంటుందో ఎవరు పొడుకుంటే వాళ్లతో పోతారంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కొంత మంది కాపులు తమ పవన్ కల్యాణ్ అని నమ్ముతున్నారని, కొంపముంచేస్తాడని హెచ్చరించారు. కాపుల కుంపటి అని తనను ఆరోపించిన పవన్ కల్యాణ్.. కాపు ల గుండెల్లో శని అని తీవ్రంగా ధ్వజమెత్తారు. కాపులను సర్వ నాశనం చేయటానికి పుట్టాడంటూ ఆగ్ర హం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మా రూరిపద్మ, జెడ్పీటీసీ శిరిగిరిచంద్రకళ, సర్పంచ్‌లు మోర్తాల వెంకటరమణారెడ్డి, చయికం వెంకటప్పా రెడ్డి, మెడబలిమి సతీష్, వైస్ ఎంపీపీ రాయన్న, ఎంపీటీసీలు మలిరెడ్డి అనూష, మనికె ఏసమ్మ, మే డవెంకటరమణ, జేసీఎస్ మండల కన్వీనర్ రెండెద్దుల వెంకటేశ్వరరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు ఎంజేఎం రామలింగారెడ్డి, శిరిగిరిగోపాలరావు, మ లిరెడ్డి ప్రభాకరరెడ్డి, కిక్కురురామిరెడ్డి, నక్కా శ్రీనివాసరావు, పీలాలక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణయుగాన్ని తలపిస్తున్న జగనన్న పాలన

'గడప గడపకు' రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు



రెంటపాళ్లలో వృద్ధురాలికి లబ్ధిని వివరిస్తున్న మంత్రి అంబటి రాంబాబు

సత్తెనపల్లి: ప్రజా సంకల్ప పాదయాత్రలో ఇచ్చిన హామీలనే కాకుండా ఇవ్వని హామీలను కూడా నెరవేరుస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలన స్వర్ణ యుగాన్ని తలపిస్తోందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. సత్తెనపల్లి మండలం రెంటపాళ్ల గ్రామంలో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొని, ఇంటింటికీ వెళ్లి ప్రజా సమస్యలను, సంక్షేమ పథకాల లబ్ధిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి రాంబాబు మాట్లాడారు. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా జగన్ మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారన్నారు. మోసపూరిత వాగ్దానాల టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, ఆయన ప్యాకేజీ పుత్రుడు, జనసేన నేత పవన్ కళ్యాణ్ ను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ముందుకెళుతున్న జగన్ మోహన్ రెడ్డిని మరోసారి సీఎం గా ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ తిరుగుతూ పథకాలపై అవగాహన కల్పించారు. పథకాల ద్వారా చేకూరిన లబ్ధిని వివరిస్తూ బుక్‌లెట్లను అందజేశారు. స్థానికంగా నెలకొన్న సమస్యలను వెంటనే సచివాలయ నిధులతో పరిష్కరించాలని అధికారులకు సూచించారు. రెంటపాళ్ల గ్రామంలో మంత్రి అంబటి రాంబాబుకు గడప గడపలో అపూర్వ ఆదరణ లభించింది. మహిళలు హారతులు ఇచ్చి ఘన స్వాగతం పలికారు. ఇంటింటికి తిరిగి ప్రజలను పలకరించారు. ప్రజలు తెలిపిన సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తూ ముందుకు సాగారు. మొత్తం 350 కుటుంబాలను ఆయన సందర్శించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఏకుల మనీషా, ఎంపీటీసీ నక్కా పద్మ, వైఎస్ఆర్ సీపీ సత్తెనపల్లి మండల పార్టీ అధ్యక్షుడు రాయపాటి పురుషోత్తమరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పెండెం బాబురావు, నాయకులు కొండ్రకుంట వెంకటేశ్వర్లు, బాసు లింగారెడ్డి, చల్లా శ్రీనివాసరావు, కొమెర శివశంకర్, పల్లె గాబ్రియేలు, మారిశెట్టి సైదయ్య, సాంబ, సహదేవుడు, తహసీల్దార్ కె.నగేష్, ఎంపీడీఓ జీవీ సత్యనారాయణ, మండలస్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు తదితరులు ఉన్నారు.

స్త్రీ విముక్తికి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ పోరాటం



అంగన్‌వాడీ కార్యకర్తలను సత్కరిస్తున్న డీబీఆర్ఎస్ నాయకులు

సత్తెనపల్లి: స్త్రీ విముక్తి కోసం పనిచేసిన వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ అని దళిత బహుజన రీసోర్స్ సెంటర్ ఉమ్మడి గుంటూరు జిల్లా కో–ఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప అన్నారు. దళిత బహుజన రీసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా హక్కులు, సాధికారతపై అవగాహన సదస్సు మంగళవారం కట్టమూరు గ్రామం ఎస్సీ కాలనీలో నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నప్ప మాట్లాడుతూ మహిళలు తమ హక్కులు, అవకాశాలు వినియోగించుకోవాలన్నారు. అనంతరం అంగన్‌వాడీ కార్యకర్తల ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వీఆర్వో సెరాబంధి, అంగన్‌వాడీ సిబ్బంది జి.రాణి, మేకరాణి, హైమావతి పాల్గొన్నారు.


అన్ని రంగాల్లో రాణించాలి



మాట్లాడుతున్న మహిళా కో-ఆర్డినేటర్

రాజుపాలెం: మహిళలు పురుషులతో సమానంగా అన్నిరంగాల్లో ముందంజలో ఉండాలని డీబీఆర్సీ మండల మహిళా కో–ఆర్డినేటర్ గడ్డిపర్తి కోటిరత్నం అన్నారు. మండలంలోని గణపవరం ఎస్సీ కాలనీలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళలకు అవగాహన సమావేశం మంగళవారం నిర్వహించారు. అంగన్‌వాడీ కార్యకర్త వెంకట రమణ, వెంకటేశ్వర్లు, మహిళలు పాల్గొన్నారు.

వైభవంగా మల్లేశ్వరుని కల్యాణం



స్వామివారి కల్యాణం

రాజుపాలెం: మండల కేంద్రంలోని శ్రీ గాయత్రి పంచాయతన ఆశ్రమంలోని మల్లేశ్వరస్వామి శివాలయంలో స్వామివార్ల కల్యాణ మహోత్సవం సోమవారం రాత్రి అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన పూజారి సాయిశర్మ కల్యాణం జరిపించారు. మంగళవారం గ్రామ పురవీధుల్లో స్వామివార్లను వాయిద్యాల మధ్య ఊరేగించారు. అన్నదానం చేశారు.

ఆనంద హోలీ..

రాజుపాలెం: మండల కేంద్రంలోని గిరిజనులు హోలీ పండుగను ఆనందంగా జరుపుకున్నారు. గిరిజన సాంప్రదాయ పద్ధతిలో నృత్యాలు చేశారు. వసంత సేవను నిర్వహించారు. అనంతరం సర్పంచ్ పులిబండ్ల అశోక్‌కు తలపాగా చుట్టి, సత్కరించారు. కార్యక్రమంలో సీతాభాయి, అలివేలిబాయి, ఇందిరాబాయి, అనసూయబాయి, సరస్వతి బాయి, పార్వతీబాయి, అంజీ నాయక్, లక్ష్మా నాయక్, బాలాజీ నాయక్, ఆంజనేయులు నాయక్, మురళీ నాయక్, చంద్రశేఖర్ నాయక్, బాబు నాయక్, భాస్కర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా గంగాదేవి తిరునాళ్ల



ప్రత్యేక అలంకరణలో గంగమ్మతల్లి

అచ్చంపేట: ఓర్వకల్లు గంగాదేవి పేరంటాళమ్మ నెల తిరునాళ్ల మహోత్సవాలు మంగళవారం అత్యంత వైభవంగా జరిగాయి. భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. పొంగళ్లు పొంగించి, మొక్కులు తీర్చుకున్నారు. ఏటా మాఘశుద్ధ పౌర్ణమి రోజు అమ్మవారికి తిరునాళ్లు నిర్వహించి, మరుసటి నెలలో పౌర్ణమినాడు నెల తిరునాళ్లు నిర్వహించడం ఆనవాయితీ అని కార్యనిర్వహణాధికారి కోటిరెడ్డి తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అచ్చంపేట ఎస్ఐ కె.పాల్ రవీంద్ర పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు.

పార్టీలకతీతంగా అభివృద్ధి: ఎంపీ



సీసీ రోడ్లు ప్రారంభిస్తున్న ఎంపీ శ్రీకృష్ణదేవరాయులు, వసంతకుమారి

పెదకూరపాడు: పార్టీలకతీతంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అభివృద్ధి పనులు చేస్తోందని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు అన్నారు. మండలంలోని గారపాడు గ్రామంలో రూ.20 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సతీమణి వసంతకుమారితో కలసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ..ఇచ్చిన హామీలను 99 శాతం పూర్తి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో క్రోసూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ ఈదా సాంబిరెడ్డి, జెడ్పీటీసీ కంకణాల స్వర్ణకుమారి, ఎంపీపీ బెల్లంకొండ మీరయ్య, వైఎస్ ఎంపీపీ షేక్ చాంద్‌బాషా, జిల్లా పార్టీ నాయకులు కంకణాల శివాజీ, షేక్ సుభాని, మంగిశెట్టి కోటేశ్వరరావు, క్రాపా విరసింహం, బచ్చు హనుమంతురావు, బత్తుల బాబు, కోటేశ్వరరావు, పెద్దింటి వెంకట్రావు, అజయ్, కొండమీద వెంకటేశ్వర్లు, గోలీయలమంద పాల్గొన్నారు.

స్వచ్ఛతపై అవగాహన పెంపొందించుకోవాలి



శిక్షణకు హాజరైన మహిళలకు సత్కారం

సత్తెనపల్లి: స్వచ్ఛతపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని కాకుమాను, ప్రత్తిపాడు ఈఓపీఆర్‌డీలు పి.నాగానంద్, ఎం. మోషే అన్నారు. సత్తెనపల్లి మండలం నందిగామ ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రంలో ఈ నెల 3 నుంచి 10 వరకు పారిశుద్ధ్యంపై పల్నాడు జిల్లాలో ఎంపిక చేసిన పది మండలాల్లో 20 ఆదర్శ గ్రామాలకు చెందిన సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, సెక్రటరీ, ఇంజినీరింగ్, వెటర్నరీ, అగ్రికల్చర్ అసిస్టెంట్లు, క్లాప్‌మిత్రలకు శిక్షణ ఇస్తున్నారు. మంగళవారం నిర్వహించిన శిక్షణలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శిక్షణకు హాజరైన మహిళలకు బొకేలు అందించి, సత్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ బి.రమాదేవి, పంచాయతీ కార్యదర్శి సీహెచ్. శ్రీనివాసరావు, ఐటీసీ రిసోర్స్ పర్సన్ చెంబేటి బొల్లయ్య తదితరులున్నారు.

గంగులపల్లిలో అసైన్డ్ భూముల పరిశీలన

బొల్లాపల్లి: మండలంలోని గుట్లపల్లి పంచాయతీ పరిధిలోని గంగుపల్లి ఎస్సీ కాలనీ అసైన్డ్ భూములను పల్నాడు జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పెద్దీటి పొలేష్ సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్సీ కాలనీవాసులు గ్రామ డి నంబర్లు 676, 677/1, 674, 665/5లో మొత్తం 30 ఎకరాలకు తమకు పట్టాలు ఇప్పించాలని, ఎప్పటి నుంచో అసైన్డ్ భూములను తమ స్వాధీనంలో ఉన్నాయని పొలేష్‌కు తెలిపారు. భూములను సందర్శించిన సమయంలో బీసీ సామాజిక వర్గానికి చెందిన కొందరు అక్కడకు వచ్చి ఆ భూములు తమ స్వాధీనంలో ఉన్నాయని తెలపగా, ప్రభుత్వ భూము లు భూమి లేని ఎస్సీ, ఎస్టీలకు మాత్రమే చెందుతాయని, ఇతరులు స్వాధీనపరచుకోవడానికి వీలు లేదని పొలేష్ చెప్పారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామస్తుల కోరిక మేరకు సమస్యను శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడుతో చర్చించి జిల్లా కలెక్టర్ ద్వారా పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

వీధి కుక్కల పట్టివేత

శావల్యాపురం: మండలంలోని కారుమంచి గ్రామంలో పంచాయతీ వారి సారథ్యంలో వీధి కుక్కలు పట్టివేత కార్యక్రమం మంగళవారం నుంచి ప్రారంభించినట్లు పంచాయతీ కార్యదర్శి చింతా శ్రీనివాసరావు తెలిపారు. ఈసందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ గ్రామంలో వీధి కుక్కల సంచారం ఉండటంతో గ్రామ స్తుల సహకారంతో సత్వర చర్యలు చేపట్టామన్నారు. పట్టుకున్న కుక్కలను అడవిలో వదిలి వేస్తామన్నారు. నాలుగు రోజుల పాటు ఈకార్యక్రమం కొనసాగుతుందని 50 కుక్కలను పట్టుకున్నట్లు చెప్పారు.

రేపు ఉచిత వైద్యశిబిరం

నాదెండ్ల: పద్దెనిమిదేళ్లలోపు దివ్యాంగులైన బాల బాలికలకు గురువారం నరసరావుపేటలోని భవిత సెంటర్‌లో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు గణపవరం భవిత పాఠశాల ఉపాధ్యాయుడు శ్రీధర్ తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకూ జరిగే వైద్య శిబిరాన్ని దివ్యాంగులైన విద్యార్థు లు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైద్య శిబిరంలో అవసరమైన వారికి పరికరాలను సర్వశిక్షా అభియాన్ ఆధ్వర్యంలో అందించనున్నట్లు చెప్పారు. మరిన్ని వివరాలకు 99890 85102లో సంప్రదించాలని కోరారు.

రెండు లారీలు ఢీ

నాదెండ్ల: జాతీయ రహదారిపై వెళ్తున్న లారీని మరో లారీ ఢీకొన్న ప్రమాదంలో లారీ ముందుభాగం ధ్వంసమైన సంఘటన చిలకలూరి పేట ఏఎంజీ ఎదురుగా ఉన్న చెక్‌పోస్టు వద్ద మంగళవారం చోటు చేసుకుంది. గుంటూరు నుంచి తమిళనాడుకు పైపులలోడుతో వెళ్తున్న లారీని పొగాకును గణపవరంలో అన్‌లోడ్ చేసి తిరిగి జాతీయ రహదారిపై యూటర్న్ తీసుకునే క్రమంలో మరో లారీ పైపులలోడు లారీని ఢీకొంది. ఈ ప్రమాదంలో పొగాకు లారీముందు భాగం పూర్తిగా ధ్వంసమైంది. అయితే ప్రమాదంలో ఎవరూ గాయాలపాలు కాలేదు. పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి ప్రమాదానికి గురైన లారీని రోడ్డుపై నుంచి తొలగించారు.

మిర్చి బస్తాలు పడి డ్రైవర్ మృతి

నరసరావుపేట టౌన్: మిర్చి బస్తాలు మీద పడి ఆటో డ్రైవర్ మృతిచెందిన సంఘటన మంగళవారం రాత్రి పట్టణంలో చోటుచేసుకుంది. కారంపూడికి చెందిన చల్లా వెంకటేశ్వర్లు(40) తన టాటా ఏసీ ఆటో వాహనంలో మిర్చి బస్తాలు తీసుకొని గుంటూరు యార్డుకు బయలుదేరాడు. పట్టణంలోని రెడ్డినగర్ వద్దకు రాగా ఆటోటైరు పంక్చరైంది. టైర్‌పంచర్ వేస్తుండగా బస్తాలు దొర్లి మీద పడటంతో వెంకటేశ్వర్లు మృతిచెందినట్లు టూటౌన్ సీఐ వీరేంద్రబాబు వెల్లడించారు.

త్రికోటేశ్వరుని సేవలో విజయనగరం ఎంపీ

నరసరావుపేట రూరల్: కోటప్పకొండ శ్రీ త్రికోటేశ్వర స్వామి వారిని విజయనగరం పార్లమెంట్ సభ్యులు బెల్లం చంద్రశేఖరరావు మంగళవారం దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఎంపీ చంద్రశేఖరరావుకు ఈవో వేమూరి గోపి స్వాగతం పలికారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు జరిపిన అనంతరం శేషవస్త్రం, తీర్థప్రసాదాలు బహూకరించా రు. తరువాత వేదపండితుల ఆశీర్వచనాలు అందజేసారు. ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఈవో గోపి ఎంపీ చంద్రశేఖరరావుకు వివరించారు. భక్తులకు అమలుచేస్తున్న అన్నప్రసాదాన్ని ఎంపీ స్వీకరించారు. పాతకోటయ్యస్వామి ఆలయానికి చేపట్టిన మెట్ల మార్గానికి ఎంపీ లాడ్స్ నుంచి రూ.5 లక్షల విరాళాన్ని ఎంపీ చంద్రశేఖర్ ప్రకటించారు.

రుణాలు సద్వినియోగం చేసుకోండి

శావల్యాపురం: స్వయం సంఘాల్లోని మహిళా సభ్యులు తీసుకున్న రుణాలు సద్వినియోగం చేసుకుని మంచి ఆర్థిక ప్రగతి సాధించాలని చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు మేనేజరు ఇలింద్రపర్తి విశ్వనాథ్ కోరారు. మంగళవారం స్థానిక బ్రాంచ్ కార్యాలయంలో స్వయం సహాయక మహిళా సభ్యులకు రుణాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజరు మాట్లాడుతూ డిపాజిట్స్ అధికంగా వడ్డీరేటు ఇస్తున్న ప్రభుత్వరంగా బ్యాంకు చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు అన్నారు. గత డిసెంబరు నెల నుంచి నేటి వరకు 48 మహిళా గ్రూపులకు రూ. 5 కోట్లు 70 లక్షలు రుణాలు మంజూరు చేశామన్నారు.

మంచి పౌరులుగా ఎదగండి

వినుకొండ టౌన్: ప్రభుత్వం అందిస్తున్న సహకారంతోపాటు దాతల సహాయాన్ని సద్వినియోగం చేసుకొని విద్యలో రాణించి మంచి పౌరులుగా ఎదగాలని విశ్రాంత ఉద్యోగుల సేవా సంఘం సభ్యులు భువనగిరి సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. పట్టణంలోని మసీ దు మాన్యంలో గల అంగన్‌వాడీ కేంద్రాన్ని విశ్రాంత ఉద్యోగుల సేవా సంఘం సభ్యులు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా తమ సంఘం తరుపున నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలలో భాగంగా కేంద్రంలోని 40 మంది చిన్నారులకు ఉపయోగపడే రైస్ కుక్కర్, వాటర్ ట్యాంక్, ప్లేట్లు, గ్లాసులు, ఇతర సామగ్రిని కేంద్రం నిర్వాహకులకు అందచేశారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు ఎం.నాగేశ్వరరావు, రామలింగేశ్వరరావు, జోజయ్య, టి. శేషయ్య, ఎంవి. శర్మ, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

రీసర్వే పనులు వేగవంతం చేయాలి

నాదెండ్ల: జగనన్న శాశ్వత భూహక్కు–భూరక్ష కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న రీసర్వే పనులను వేగవంతం చేయాలని తహసీల్దార్ ఏవీ రమణ చెప్పారు. చిరుమామిళ్ళ గ్రామంలో మంగళవారం రీసర్వే పనులను ఆమె పరిశీలించారు. గ్రామంలో రీసర్వే పనులు 75 శాతం పూర్తికాగా గడిచిన రెండు రోజులుగా హద్దు రాళ్ల ఏర్పాటు కార్యక్రమం జరుగుతోంది. సుమారు వందేళ్ల అనంతరం తిరిగి ప్రస్తుతం భూముల సర్వే జరుగుతోందని, దీంతో గ్రామాల్లో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందన్నారు. రీసర్వే అనంతరం రైతులకు పత్రాలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో నాదెండ్ల సొసైటీ చైర్మన్ సింగారెడ్డి కోటిరెడ్డి, సర్వేయర్ అబ్బూరి శ్రీనివాసరావు, వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విస్తృత సేవలందించాలి



నాదెండ్ల: సచివాలయాల్లో ప్రజలకు విస్తృత స్థాయిలో సేవలందించాలని జెడ్పీ సీఈవో జె.మోహన్‌రావు చెప్పారు. మండల కేంద్రమైన నాదెండ్ల మండల పరిషత్ కార్యాలయాన్ని, 1వ సచివాలయాన్ని మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్న తీరు, స్పందన కార్యక్రమంలో వచ్చిన ప్రజల వినతులను సకాలంలో పరిష్కరిస్తున్నారా లేదా అని పరిశీలించారు. రికార్డులు తనిఖీ చేసి సిబ్బంది సకాలంలో విధులకు హాజరవుతున్నారా లేదా అని పరిశీలించి డ్రెస్ కోడ్‌ను తప్పనిసరిగా పాటించాలన్నారు. సచివాలయాల్లో ప్రభు త్వం నిర్దేశించిన సేవలన్నీ ప్రజలకు అందేలా చేసి మెరుగైన ఫలితాలు సాధించాలన్నారు. అనంతరం ఎంపీపీ తలతోటి రాణి, ఎంపీడీవో జాకీర్‌హుస్సేన్‌లు సీఈవో మోహన్‌రావును శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఎంఈవో ఆంజనేయులు, పంచాయతీరాజ్ ఏఈ రమణారెడ్డి, ఏపీవో పుష్పరాజు, కార్యదర్శి శేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

చల్లగా చూడమ్మా.. గంగమ్మ తల్లి



ప్రత్యేక పూజలో ఎమ్మెల్యే సతీమణి వసంతకుమారి, భక్తులు

పెదకూరపాడు: రాష్ట్ర నలుమూల నుంచి తరలివచ్చిన భక్తులతో గారపాడు గంగమ్మ తల్లి దేవాలయం కిటకిటలాడింది. అమ్మవారి తిరునాళ్ల మంగవారం అత్యంత వైభవంగా జరిగింది. కోర్కెలు తీర్చే తల్లిగా.. గంగమ్మ తల్లిని భక్తులు పూజిస్తారు. తెల్లవారుజాము నుంచే భక్తులు పొంగళ్లు పొంగించి, అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. జెడ్పీటీసీ కంకణాల స్వర్ణకుమారి, శివాజీ దంపతులు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సతీమణి వసంత కుమారి ప్రారంభించారు. గంగమ్మ తల్లిని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు, తుళ్లూరు డీఎస్పీ పోతురాజు, సీఐలు శివనాగరాజు, సురేష్, మండల పార్టీ అధ్యక్షుడు బెల్లంకొండ మీరయ్యా, కంచేటి సాయి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో క్రోసూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ ఈదా సాంబిరెడ్డి, ఎంపీపీ బెల్లంకొండ మీరయ్య, వైఎస్ ఎంపీపీ షేక్ చాంద్‌బాషా, మండల పార్టీ అధ్యక్షుడు షేక్‌మస్తాన్ షరీఫ్, జీడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ హరిబాబు, జిల్లా పార్టీ కార్యదర్శి మంగిశెట్టి కోటేశ్వరరావు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ షేక్ సుభాని, నాయకులు బచ్చు హనుమంతురావు, బత్తుల బాబు, కోటేశ్వరరావు, మైనేని నరేంద్ర, స్థానిక పార్టీ నాయకులు అమ్మవారిని దర్శించుకొన్నారు.

ఆకాశమే హద్దుగా.. మహిళలు అభివృద్ధి చెందాలి

ఎమ్మెల్యే శంకరరావు సతీమణి వసంతకుమారి



ఆటల పోటీలు ప్రారంభిస్తున్న వసంతకుమారి

అమరావతి: వచ్చిన ప్రతి అవకాశాన్ని ఉపయోగించుకుని ఆకాశమే హద్దుగా మహిళలు అభివృద్ధి చెందాలని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సతీమణి వసంతకుమారి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం మండల ప్రజా పరిషత్ సిబ్బందికి స్థానిక శ్రీరామ కృష్ణ హిందూ హైస్కూల్‌లో ఆటలపోటీలు నిర్వహించారు. ఈ పోటీలను వసంతకుమారి ప్రారంభించి, మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి నామినేటెడ్ పదవుల్లో మహిళలకు 50శాతం రిజర్వేషన్ కల్పించినట్లు తెలిపారు. అటల పోటీలలో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మాధురి, డాక్టర్ లక్ష్మి, జెడ్పీటీసీ కరుణకుమారి, అమరావతి, ధరణికోట గ్రామ సర్పంచ్‌లు పి.రాజేశ్వరి, మాదాసు పావని, జి.కుమారి, సచివాలయాల సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, అశా వర్కర్లు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.